# పాణి

## "వల్లరి"

మా ఇంటి ప్రక్కయింట్లో వుంటూండేవాళ్లు నరసయ్యా అతని సంసారమున్నూ. వాడికేమీ పనిలేదు ఒక్క ఒకే పనితప్ప—తప్పత్రాగి తందనాలాడటం. బట్వాడా డబ్బులు బజారులోనే వెచ్చించి వచ్చేవాడు. సందలాడడము తరువాయి తెల్లగుర్రాన్నెక్కి తూగులాడుతూ యింటికివచ్చేవాడు, అమ్మ...ఆలీ తిట్టూ.

ఆ యింటికి రెండు సంవత్సరాలక్రితం పాణీ అనే పన్నెండేళ్ళ కుర్రాడు వచ్చాడు. అతడు నరసయ్య భార్యని 'అక్కయ్యా' అని పిలుస్తూండేవాడు. అది యే విధమైన చుట్టరికమో! బంధుత్వంవల్ల వచ్చిన వరుసో లేక మధ్యలో తెచ్చిపెట్టుకొన్న వావివరుసో తెలీదు-యిప్పటికున్నూ!

పాణీ రాళ్ళు మోస్తుండేవాడు. ఆ వచ్చిన కూలీ 'అక్క' చేతిలో పెట్టేవాడు. ఒక్క దమ్మిడీఅయినా కర్చుచేసి కొనుక్కునేవాడు కాదు. ఒకవేళ వాళ్ళక్కయ్య కానీడబ్బు యిస్తే జంతికలో లేక మరి యితరమైన వేవన్నా తెచ్చి 'అక్కయ్య' పిల్లలు ముగ్గురకూ యిచ్చేవాడు. వాళ్లు నవ్వుతూ తింటుంటేచూసి ఆనందించేవాడు.

తప్పత్రాగి వచ్చినవాడికి చక్కగా కాళ్లుకడిగి మంచంమీద కూర్చోబెట్టి బాగా మేత పెట్టేది. ఒకప్రక్కన తిట్టూనే వయ
నంగా ఆరగించి మత్తుగా పవ్వళించేవాడు నరసయ్యా దొర.

నాకు చాలా కోపంగా వుండేది. ఎందుచేతనంటే అలా డబ్బంతా త్రాగి తగలేస్తే పెళ్ళాం, పిల్లలు యేమౌతారని? అలా వచ్చి చితకతన్నేవాడిని పస్తులుమాడ్చక తాను పస్తుండి; వీకవరకు మెక్కబెట్టి, కాళ్లుపట్టి, జోలపాడి నిద్రపుస్తే వాడికేమి తెలుస్తుందంట? పోనీ ఆ ఆరగించేసొమ్ము వాళ్ళతాతలు సంపాదించిన ఆస్తికాదుగా! ఒక పన్నెండేళ్ళ పసిగుడ్డు వూపిరి బిగపట్టి, శరీరంలోని ప్రతి అణువణువు శక్తిని కేంద్రీకరించి బండరాళ్లుమోసిన డబ్బుగా!

'ఆకలి-ఆకలి' అని అటమటించే పసికూనలకూ, యే దారీతెన్నూ తెలుసుకోలేనటువంటి స్త్రీకి, తన కష్టార్జితం వెచ్చిస్తున్నాడంటే అర్థంవుంది. కాని వచ్చిన డబ్బంతా కల్లుపాకలకుపోసి కలాలీగారమ్మగళ్ళాపెట్టి రోజుకురోజూ అంగుళము చొప్పున పూడ్చే యీ అప్రయోజకునికి కర్చవుతుంటే యెలా చూస్తూ వూరుకోనేవాడని? నేనే పాణీఅయివుంటే వాడికి నాకష్టార్జితం తాకటమేకాకుండా గాలికూడా సోకనిచ్చేవాడినికాను. కోపంపట్టలేక చెప్పాను కూడా పాణీకూ, వాళ్ళ 'అక్కయ్య'కూ, పస్తులు మాడేస్తేగాని బుద్ధిరాదు అని. కాసి నా గొడవ అడవిగోలయింది.

నరసయ్య పీకవరకూ త్రాగి వచ్చి పెళ్ళాన్ని చెవులు చిల్లులుపడేట్టు నానా బండబూతులు తిట్టడమేగాకుండా, అడపా తడపా చితుకతంతూండేవాడు. అలా ఒక ప్రక్కన తన్నులుతింటూనే వాడినిలాలించి, బుజ్జగించి, సపర్యలు చేస్తుండేది—అన్నం తినిపిస్తుండేది.

ప్రక్క గదిలో ఊచలులేని కిటికీ గుండా శూన్యాకాశాన్ని చూస్తూ కూర్చుండేవాడు పాణీ. ఎంతసేపు అలా కూర్చునేవాడో! వాళ్ళ 'అక్కయ్య' వచ్చి 'పాణీ-ఇంకా పడుకోలేదేమి?' అనో, లేక 'పనిలోకి వెళ్ళలేదేమి?' అనో ప్రశ్నిస్తే వులిక్కిపడి యీ ప్రపంచంలో పడేవాడు.

* * *

'బుర్రాసాహెబు' గారి మేడ కట్టుతున్నారు. పాణీ రాళ్ళు అందిస్తున్నాడు.

కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12, అరుణాచల మొదలివీధి,18, బీటు, మద్రాసు.

మేడమీదకు నిచ్చెనద్వారా. మేస్త్రీ 'జల్దీ—జల్దీ' అని అరుస్తున్నాడు. చెమటలు కక్కుకొంటూనే పనిచేస్తున్నాడు పాణీ—పన్నాలుగేళ్ళ కుర్రాడు. ఫ్యాక్టరీ గొట్టాం మోతపెట్టింది 12 గంటలయిందని తెల్పుచూ! తల తిరిగిపోతోంది......కాలు జారి నిచ్చెనమీంచి క్రిందపడిపోయాడు పాణీ. బలంగా గాయాలు తగిలాయి.

* * *

ఆస్పటలు యేడవ వార్డులో పండుకునివున్నాడు పాణీ. 'అక్కయ్య' మంచం మీద కూర్చుంది. నేనూ అక్కడే నిలబడి వున్నాను. పాణీ అన్నాడు 'లేదక్కయ్యా, ఏడవకు అక్కయ్యా... నేను బాగవుతాను ...మంచి స్థితిలోకి పోతాను,'

'...........'

'ఏడుస్తున్నావా—అక్కయ్యా... ఒక్కసారి నవ్వవూ' అని అడిగాడు.

'అక్కయ్య' యేడుపులోనే కళ్ళనీళ్ళు సంబాళించుకుని నవ్వింది.

అతడు సంతోషంగా కళ్ళు మూసుకొన్నాడు!

అంతే!

అతడు 'అక్కయ్య'కు చేసిన సేవకు, పడ్డకష్టానికి కోరినప్రతిఫలం ఆ'అక్కయ్య' చిరునవ్వే—బోలు!